సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
శనివారం । 18 । ఫిబ్రవరి । 2023



భక్తుని విరాళం


రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి గంటి కామేశ్వరరావు (హైదరాబాద్) శుక్రవారం రూ.50 వేల విరాళం సమర్పించారు.



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు గుండాబత్తుల సత్యనారాయణమూర్తి దంపతులు (భీమడోలు) శుక్రవారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.

డెల్టాలకు 6,895 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శుక్రవారం 6,895 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,030, మధ్య డెల్టాకు 1,325, పశ్చిమ డెల్టాకు 3,540 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 8.05 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం



స్వామివారి శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో స్వామివారి శాంతి కల్యాణాన్ని ఆర్జిత సేవగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అనంతరం విష్వక్సేన పూజతో స్వామివారి శాంతి కల్యాణాన్ని అర్చకులు ప్రారంభించారు. ప్రధానార్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు ఆధ్వర్యాన అర్చకులు, వేద పండితులు ఈ కల్యాణం నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహాలకు ముసుగులు.. ఫ్లెక్సీల తొలగింపు

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో అధికారుల చర్యలు

అమలాపురం టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అమలాపురంలో రాజకీయ నేతల విగ్రహాలకు అధికారులు ముసుగులు వేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రాజకీయ నేతల ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బోర్డులు కూడా తొలగిస్తున్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు తొలగింపు చర్యలు చేపట్టారు. పట్టణ ప్రణాళిక అధికారి ఎం.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆ విభాగం సిబ్బంది రెండు రోజులుగా ఈ పనిలో నిమగ్నమయ్యారు. పట్టణంలో దాదాపు 35 వరకూ విగ్రహాలకు ముసుగులు తొడిగారు. 180 ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఎవరైనా విగ్రహాల ముసుగులు తొలగించినా.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా తక్షణం వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ నాయుడు హెచ్చరించారు.

ముక్కంటి.. మురిసేలా..

● మహా శివరాత్రి వేడుకకు సర్వం సిద్ధం ● ముస్తాబయిన శైవ క్షేత్రాలు

సాక్షి, అమలాపురం: పావన గోదావరి అలలతో అణువణువూ పునీతమవుతున్న పుణ్యభూమి కోనసీమ. ఈ నేల నలుచెరగులా ప్రకృతి అందాలు కనువిందు చేయడమే కాదు.. ఆధ్యాత్మికత సైతం పరిమళిస్తుంది. చాలా ఏళ్ల తరువాత అమావాస్య ముందు శని త్రయోదశి.. సరిగ్గా అదే రోజు మహాశివరాత్రి పర్వదినం ఈ శనివారం వచ్చాయి. ఇలా రావడం చాలా అరుదు. ఈ నేపథ్యంలో మహాశివరాత్రి వేడుకలకు ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు.

ప్రసిద్ధ ఆలయాలెన్నో..

జిల్లాలో సుప్రసిద్ధ శైవ క్షేత్రాలు అనేకం ఉన్నాయి. వీటిలో ద్రాక్షారామ, కోటిపల్లి, ముక్తేశ్వరం, పలివెల, కుండలేశ్వరం వంటివి ఉన్నాయి. ఇవి కాకుండా ఇంకా వందలాదిగా కొలువుదీరిన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ముస్తాబు చేస్తున్నారు. జిల్లాలోని ప్రసిద్ధ ఆలయాలను భక్తులు సందర్శించేందుకు వీలుగా రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురంతో పాటు పలు డిపోల నుంచి ఆర్టీసీ అదనపు సర్వీసులు నడుపుతోంది. ఆలయాల వద్ద దర్శనాలు క్రమ పద్ధతిలో జరిగేందుకు బారికేడ్లు, తాగునీరు,



కోటిపల్లి కోనేటిలో దర్శనమిస్తున్న పరమేశ్వరుడు

చిన్న పిల్లలకు పాలు పట్టేందుకు ప్రత్యేక రూములు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదావరి రేవులు, సముద్ర తీరం వద్ద పటిష్ట రక్షణ చర్యలు చేపట్టారు.

ఇంకా.. : రాజోలు మండలంలోని కడలి కపోతేశ్వరస్వామి, శివకోడు ఉమా కొప్పేశ్వరస్వామి, అంతర్వేది నీలకంఠేశ్వరస్వామి, అంబాజీపేట మండలం వ్యాఘ్రేశ్వరంలో వ్యాఘ్రేశ్వరస్వామి ఆలయం, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి, కొత్తపేట మండలం పలివెలలో ఉమా కొప్పేశ్వరస్వామి, కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యంలోని కాలభైరవస్వామి ఆలయాల్లో కూడా శివరాత్ర ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. బ్రహ్మసమేధ్యం వెళ్లే భక్తుల కోసం జి.మూలపొలం, బలుసుతిప్ప నుంచి ప్రత్యేకంగా బోట్లు నడపనున్నారు.

ముక్తిని ప్రసాదించే క్షణముక్తేశ్వరుడు



ముక్తేశ్వరస్వామి ఆలయం

అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో వేంచేసి ఉన్న ముక్తికాంత సమేత క్షణముక్తేశ్వర స్వామి విగ్రహాన్ని బ్రహ్మహత్యా పాతకం నుంచి విముక్తి కోసం ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించారని నమ్ముతారు. ఇక్కడ స్వామివారిని దర్శిస్తే పాపాల నుంచి విముక్తి లభిస్తుందని నమ్మకం. ఆలయం సమీపంలోని గోదావరి వృద్ధ గౌతమీ పాయ (తొగరపాయ) వద్ద భక్తులు స్నానాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కుండలేశ్వరుని దర్శనం.. అనంత ఫలం



కుండలేశ్వరస్వామి

కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామంలో వెలసిన పార్వతీ సమేత కుండలేశ్వరుని దర్శనం అనంత కుండాల ఫలాన్నిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. నూరు గోవులను హత్య చేసిన పాపం కుండలేశ్వరుని దర్శిస్తే పరిహారమవుతుందని అంటారు. కోరిన కోర్కెలు తీరుతాయని నమ్ముతారు.

పంచారామం.. శక్తి పీఠం



విద్యుద్దీప కాంతుల్లో దేదీప్యమానంగా మెరిసిపోతున్న భీమేశ్వరస్వామి ఆలయం

దక్షిణ కాశీగా, పంచారామ క్షేత్రాల్లో, త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి పొందిన ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయం మహిమాన్విత శైవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. అష్టాదశ శక్తిపీఠాల్లో 12వదైన ఈ క్షేత్రంలో మాణిక్యాంబ అమ్మవారు వెలిశారు. ఇక్కడ శివలింగం 18 అడుగుల ఎత్తు ఉంటుంది. ఆలయ నిర్మాణం రెండంతస్తుల్లో ఉంటుంది. శివరాత్రి సందర్భంగా ఇక్కడకు లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముంది.

నిత్య కల్యాణేశ్వరుడు.. భద్రకాళీ సమేతుడు



వృద్ధ గౌతమి తీరాన వెలసిన సుప్రసిద్ధ శైవక్షేత్రం మురమళ్ల. ఇక్కడ ప్రధాన దైవం భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి. పెళ్లి కాని యువతీ యువకులు ఇక్కడ స్వామి వారికి కల్యాణం చేయించుకుంటే వివాహం జరుగుతుందని నమ్ముతారు. దేశంలోని ద్వాదశ పుష్కర నదీ జలాలతో ఇక్కడ స్వామివారికి అభిషేకం చేయనున్నారు. ఐదు రోజులు పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి.

గౌతమీ తీరంలో వెలసిన సోమేశ్వరుడు



కె.గంగవరం మండలం కోటిపల్లిలోని ఛాయాసోమేశ్వరస్వామి ఆలయానికి వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. గౌతమీ నదీ తీరాన ఉన్న ఈ ఆలయంలో రాజరాజేశ్వరీ సహిత ఛాయాసోమేశ్వరస్వామి, అమ్మవార్లతో కూడిన కోటేశ్వరస్వామివారు, శ్రీదేవి, భూదేవి సహిత జనార్దనస్వామి వారు ఉన్నారు. ఈ విగ్రహాలను ఇంద్రుడు, చంద్రుడు, కశ్యప మహర్షి ప్రతిష్ఠించారని భక్తుల నమ్మకం.

శనైశ్చర క్షేత్రం.. మందపల్లి



కొత్తపేట మండలంలోని మందపల్లి ప్రసిద్ధ శనైశ్చర క్షేత్రం. ఇక్కడ ఉమా మందేశ్వరుడికి (శనైశ్చరుడు) అభిషేకాలు చేసేందుకు, స్వామిని దర్శించేందుకు దేశం నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తూంటారు. ఇక్కడి శివలింగాన్ని సాక్షాత్తూ శనైశ్చరుడే స్వయంగా ప్రతిష్ఠించాడని చెబుతారు. ఇక్కడ నువ్వుల నూనెతో అభిషేకం చేస్తే శనిదోషం పరిహారమవుతుందని భక్తులు నమ్ముతారు. ఈసారి శని త్రయోదశి, మహాశివరాత్రి పర్వదినాలు కలసి రావడంతో మందపల్లికి సుమారు లక్ష మంది వస్తారని అంచనా వేస్తున్నారు.

గురుకులాల సమస్యలకు 90 రోజుల్లో పరిష్కారం

- నాడు – నేడు రెండో విడతలో రూ.కోటి నిధులకు ప్రతిపాదనలు
- కలెక్టర్ హిమాన్షు శుక్లా

అల్లవరం: గోడి గ్రామంలోని బాలురు, బాలికల గురుకుల పాఠశాలల్లోని సమస్యలను 90 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. తరగతి గదులు, క్రీడా మైదానం, బాలుర, బాలికల హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గురుకులాల్లో పారిశుధ్యం, కిటికీలకు మెష్‌లు, ట్యూబ్ లైట్లు, గ్రౌండ్ ఫిల్లింగ్, డ్రైనేజీ, తలుపులు, వంటశాల వంటి అంశాల్లో లోపాలను గుర్తించామన్నారు. బాలుర గురుకులం సమస్యలపై ఇటీవల ఫిర్యాదులు రావడంతో వాటి పరిష్కారానికి నాడు – నేడు రెండో విడతలో రూ.50 లక్షలు కేటాయించారు. అయితే ఇక్కడి సమస్యల దృష్ట్యా ఈ నిధులు చాలవని, రూ.కోటి కేటాయింపునకు మళ్లీ ప్రతిపాదించాలని అధికారులను ఆదేశించారు. ఈ గురుకులాల్లో నాడు – నేడు తొలి విడత కింద రూ.36 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. వేదాంత, కెయిన్ ఎనర్జీ సంస్థ ద్వారా రూ.36 లక్షలు మంజూరయ్యాయని, వీటిని ఖర్చు



బాలుర గురుకులంలో వంటశాల పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శుక్లా

చేయాల్సి ఉందని చెప్పారు. మురుగు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాలురు, బాలికల గురుకులాల్లో అదనపు డిజిటల్ క్లాస్ రూముల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థతో చర్చించామన్నారు. వచ్చే వారం వైద్య శిబిరాలు నిర్వహించాల్సిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిని ఆదేశించామని చెప్పారు. వంటశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళలకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట ఆర్‌డీఓ వసంతరాయుడు, డీసీఓ మురళీకృష్ణ, పంచాయతీ రాజ్ డీఈ రాజ్‌కుమార్, తహసీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్, ఎంపీడీఓ సరోవరరావు, ప్రిన్సిపాల్స్ సాయిబాబు, ఉమా కవిత తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడిని నివారిస్తాం

- రూ.2.5 కోట్లతో 30 క్రాస్‌బండ్ల నిర్మాణం
- కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడి
- గొరగనమూడి డ్రెయిన్‌పై అడ్డుకట్ట పరిశీలన

ఉప్పలగుప్తం: రబీ సాగులో నీటి ఎద్దడిని నివారిస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఇందు కోసం జిల్లావ్యాప్తంగా 30 చోట్ల రూ.2.5 కోట్ల వ్యయంతో క్రాస్‌బండ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉప్పలగుప్తం మండలం కూనవరం సమీపాన గొరగనమూడి డ్రెయిన్‌పై ఏర్పాటు చేసిన క్రాస్ బండ్(అడ్డుకట్ట)ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన క్రాస్‌బండ్లు నిర్మించాలని సూచించారు. ఇంజిన్లతో నీరు తోడుకోవడానికి డీజిల్ ఖర్చుల నిమిత్తం రూ.5 కోట్ల వరకూ కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. ఈ–క్రాప్ దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. పైలట్ ప్రాజెక్టులో ఎంపిక చేసిన గొరగొనమూడి డ్రెయిన్ తవ్వకాలకు చర్యలు చేపడితే ఖరీఫ్ సాగుకు ఆటంకం ఉండదని భీమనపల్లి, సంగవరం, గొల్లవిల్లి గ్రామాల రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా



గొరగనమూడి డ్రెయిన్‌పై క్రాస్‌బండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శుక్లా

స్పందించారు. ఈ పనులు త్వరలోనే చేపడతామని తెలిపారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాస్, ఈఈ డీవీ రామ్‌గోపాల్, డీఈ శ్రీనివాస్, డ్రెయిన్స్ డీఈ ఎంవీవీ కిషోర్, ఈఈ కె.సుబ్బయ్య, ఏఈలు కె.సునీతాదేవి, ఎస్.శివరామకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీ ఎంఏ షంషీ, తహసీల్దార్ జె.వెంకటేశ్వరి, వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు, జిల్లా ఉద్యానవన బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఊటాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి సమన్వయంతో కృషి

సాక్షి, అమలాపురం: మత్స్యకారుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలులో గ్రామీణ పేదరిక నిర్మూలన, మెప్మా, జిల్లా పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్, మార్కెటింగ్ ఏడీలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. యూనిట్లు గ్రౌండ్ చేస్తూ, ఆయా వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన వివిధ శాఖల సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఫిష్ ఆంధ్ర, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, డొమెస్టిక్ మార్కెటింగ్ రిటైల్ అవుట్‌లెట్ల అమ్మకాలకు సంబంధించి 245 మినీ యూనిట్లు, 70 పెద్ద తరహా యూనిట్లు; ఇన్సులేటెడ్ వాహనాలకు సంబంధించి నాలుగు చక్రాల వాహనాలు 8, మూడు చక్రాల వాహనాలు 16, మార్కెటింగ్ షాపుల కేటాయింపునకు రూ.20 లక్షలతో సూపర్ యూనిట్, రూ.50 లక్షలతో లాంజ్ యూనిట్లు, చేపల పరిశ్రమల స్థాపన మంజూరుకు రూపొందించిన ప్రతిపాదనలపై సమన్వయ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్షించారు. మత్స్యశాఖ జేడీ షేక్ లాల్ మహమ్మద్, డీడీ శ్రీనివాసరావు, ఎల్‌డీఎం లక్ష్మీపతిరావు, డీఆర్‌డీఏ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.

● గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. వైద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల కన్వర్జెన్సీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. గర్భిణీ నమోదైనప్పటి నుంచి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ప్రసవ ప్రణాళిక, కాన్పు, ప్రమాదకర గర్భిణుల గుర్తింపు, ఆసుపత్రి ప్రసవాలు, తల్లిపాల ప్రాధాన్యం, బాలింతలు, నవజాత శిశువుల సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, పిల్లల్లో పెరుగుదల పర్యవేక్షణ, అదనపు పౌష్టికాహారం, బాల్య వివాహాల నియంత్రణపై సమీక్షించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర, అదనపు డీఎంహెచ్ఓ భరతలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ జీవీ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

● ఉగాది నాటికి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన పురోగతిపై ఆయన సమీక్షించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ చంటిబాబు, హౌసింగ్ పీడీ ఎం.బాబూరావు, ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మడికి మార్కెట్‌కు నేడు సెలవు

ఆలమూరు: మహా శివరాత్రి సందర్భంగా మడికి గ్రామంలోని అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్‌కు శనివారం సెలవు ప్రకటించినట్లు శ్రీభక్తాంజనేయ కూరగాయల మార్కెట్ కమిటీ వ్యవస్థాపకుడు పర్వతనేని రామారావు (అబ్బు), అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మార్కెట్ వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించనున్నామన్నారు.

నైపుణ్యంతోనే రాణింపు



కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న రాజు, ప్రిన్సిపాల్స్

అమలాపురం రూరల్: నైపుణ్యంతోనే విద్యార్థులు రాణిస్తారని భారత్ బయోటెక్ హోల్‌టైమ్ డైరెక్టర్, శాస్త్రవేత వాడ్రేవు కృష్ణమోహన్ అన్నారు. అమలాపురంలో ఎస్‌కేబీఆర్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన ఆయన శుక్రవారం ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బయోటెక్నాలజీ, ఆరానిక్ కెమిస్ట్రీ విద్యార్థులు పరిశోధనలు, వైరస్‌ల నిర్మూలనపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాల పాలక మండలి సభ్యుడు డీఎస్ఎస్ రాజు, ప్రిన్సిపాల్స్ పెచ్చెట్టి కృష్ణకిషోర్, ఎస్‌వీ కుమారశాస్త్రి ఆధ్వర్యాన కృష్ణమోహన్‌ను ఘనంగా సత్కరించారు.

రగిలిన సెగ

● కొంప ముంచిన 'బాబు' టూర్ ● సీట్లు సితారయ్యేలా సిగపట్లు
● టీడీపీలో ఇన్‌ఛార్జిలకు గట్టి సెగ ● రాజుకుంటున్న అసమ్మతి కుంపట్లు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: పార్టీని బలోపేతం చేస్తామంటూ వచ్చిన చంద్రబాబు తమను గోదాట్లో ముంచి పోతున్నట్టుగా ఉందని తెలుగు తమ్ముళ్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ సీట్లకు సెగ పెట్టేందుకే ఆయన వచ్చినట్టుగా ఉందని నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఆవేదన చెందుతున్నారు. చంద్రబాబు మూడు రోజుల పర్యటన వల్ల ప్రయోజనం మాట దేవుడెరుగు.. కొత్త సమస్యలతో తల బొప్పి కట్టిందంటున్నారు. చంద్రబాబు పర్యటనలో టీడీపీ విభేదాలు రచ్చకెక్కి సిట్టింగ్‌ల సీట్లకు సెగ తగిలింది. తొలి రోజు బుధవారం రాజానగరంలో మొదలైన విభేదాలు చివరి రోజైన శుక్రవారం పెద్దాపురంలో కూడా కొనసాగాయి. అధినేత పర్యటనతో సీన్ రివర్స్ అయ్యిందని ఇన్‌చార్జిలు తల పట్టుకుంటున్నారు. వర్గ విభేదాలపై నియోజకవర్గ కార్యకర్తల సమీక్షల్లో చంద్రబాబు దాటవేశారని క్యాడర్ పెదవి విరుస్తున్నారు.

రాజానగరంలో కేరాఫ్ లేదు

చంద్రబాబు తీరుతో నొచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ టీడీపీ రాజానగరం ఇన్‌చార్జి పదవికి ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన తప్పుకున్న తరువాత ఆ పార్టీకి అక్కడ దిక్కు లేకుండా పోయింది. మరొకరిని ప్రకటిస్తారని ఎదురు చూశారు. పుట్టి మునిగిపోతున్న పార్టీ బరువు మోయడానికి నాయకులెవరూ పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ తరుణంలో తమ సామాజిక వర్గానికే సీటు ఇవ్వాలంటూ బీసీకి చెందిన బొర్ల బాబూరావు అసమ్మతి గళం వినిపించారు. పెందుర్తి అనుయాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు తనకాల నాగేశ్వరరావు, వ్యతిరేక వర్గం నుంచి బొర్ల బాబూరావు మధ్య ఆధిపత్య పోరు రోడ్డున పడింది. ఎవరూ దిక్కులేక ఇన్‌చార్జిగా తమ నేతనే కొనసాగిస్తున్నారని పెందుర్తి వర్గం బాహాటంగా చెప్పడమే వివాదానికి కారణమైంది. అందుకే కోరుకొండలో చైతన్య రథం పైకి చంద్రబాబు పిలిచినా పెందుర్తి వెళ్లలేదని తెలిసింది.

వర్మా.. ఇదేం ఖర్మ!

పిఠాపురం టీడీపీలో తిరుగులేని నాయకుడిగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి ఎస్‌వీఎస్ఎన్ వర్మకు తొలిసారి పెద్ద షాక్ తగిలింది. ఆయన వ్యవహార శైలితో విసుగెత్తిపోయిన వారందరూ ఒక్కటై జగ్గంపేటలో చంద్రబాబును కలిసి అసంతృప్తి గళం వినిపించారు. ఇక్కడ పార్టీ రెండుగా చీలిపోయింది. జ్యోతుల సతీష్, మాదేపల్లి శ్రీను, దుడ్డు నాగు, కుంపట్ల సత్యనారాయణ తదితరులు వర్మతో విభేదిస్తున్నారు. ఈ వర్గానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. వర్మ అసంతృప్తి వాదులు



పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు వ్యతిరేకంగా గళం విప్పిన తమ్ముళ్లు

బాబును కలవడానికి నవీన్ ఆశీస్సులు లేకపోలేదని అంటున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎవరొచ్చినా నవీన్ కలుపుతారని ఆ వర్గం సమర్థించుకుంటోంది. కాపు సామాజికవర్గం అత్యధికంగా ఉన్న పిఠాపురం నుంచి ఆ సామాజికవర్గ నేతలు నవీన్‌ను ప్రతిపాదిస్తున్నారు. అందుకే 40 కార్లలో వెళ్లి, వర్మకు సీటిస్తే పని చేసేది లేదని ఆయన వ్యతిరేకులు తమ అధినేతకు తెగేసి చెప్పారు. వర్మ సీటుకు ఎసరు పెట్టేందుకు చర్యలు మొదలయ్యాయని వినికిడి.

రాజప్పా.. మాకొద్దప్పా..

కాకినాడ జిల్లాలో ఏకైక టీడీపీ ఎమ్మె ల్యే నిమ్మకాయల చినరాజప్ప. చంద్రబాబు పక్కన ఉండగానే ఈయనకు పార్టీ శ్రేణుల నుంచి నిరసన సెగ తాకింది. రోడ్‌షో వేట్లపాలెం వెళ్లేసరికి మాజీ ఎమ్మె ల్యే దివంగత బొడ్డు భాస్కరరామారావు వర్గీయులు 'టీడీపీ ముద్దు – చినరాజప్ప వద్దు' అంటూ నిరసనకు దిగారు. ఒకప్పుడు ఈ నియోజకవర్గానికి తిరుగులేని నాయకుడిగా ఒక వెలుగు వెలిగిన భాస్కర రామారావు స్థానే చినరాజప్ప రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయ్యారు. మూడోసారి చినరాజప్పను ఎమ్మెల్యేను చేయాలని గురువారం రాత్రి పెద్దాపురంలో బాబు ప్రకటించారు. దీంతో ఆశవహుల్లో అసంతృప్తి రాజుకుంది. పెద్దాపురం టిక్కెట్టు రేసులో చినరాజప్ప కాకుండా బొడ్డు సామాజిక వర్గం నుంచి వెంకట రమణ, గుణ్ణం చంద్రమౌళి ఉన్నారు. చంద్రబాబు ప్రకటన ఆ వర్గీయుల్లో అసంతృప్తి రాజేసింది. వేట్లపాలెంలో తన కళ్లెదుటే చోటు చేసుకున్న ఈ పరిణామంతో అవాక్కైన చంద్రబాబు.. ఇది పద్ధతి కాదు అంటూనే దివంగత భాస్కర రామారావు సేవలను కొనియాడుతూ శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయినా 'రాజప్పా గోబ్యాక్' అంటూ వ్యతిరేకులు నినాదాలు చేశారు. మొత్తంమీద చంద్రబాబు మూడు రోజుల పర్యటనతో నియోజకవర్గ ఇన్‌చార్జిలు కక్కలేక మింగలేక అన్నట్టుగా తయారయ్యారు.




టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జిని మార్చాలంటూ ఏలేశ్వరంలో ఇటీవల తమ్ముళ్ల ఆందోళన

ప్రత్తిపాడులో రోడ్డెక్కిన నిరసన

టీడీపీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి వరుపుల రాజాకూ నిరసన సెగ తాకింది. రాజాను తప్పించాలంటూ ఆ పార్టీ నేతలు ఏలేశ్వరం మెయిన్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించే వరకూ వెళ్లారు. బీసీ నేత పైల సుభాష్‌చంద్రబోస్‌కు టిక్కెట్టు ఇవ్వాలంటూ ఏపూరి శ్రీను, రొంగల సూర్యారావు తదితరులు రచ్చ చేశారు. దీని వెనుక కర్త, కర్మ, క్రియ అంతా సీనియర్ నాయకుడు జ్యోతుల నెహ్రూయేనని రాజా వర్గీయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జ్యోతుల మద్దతు లేకుండా బోస్ అంతటి సాహసం చేయలేరని అంటున్నారు. గత ఎన్నికల్లో నెహ్రూ తనయుడు, పార్టీ ప్రస్తుత కాకినాడ జిల్లా అధ్యక్షుడు నవీన్‌కు ఎంపీ సీటు రాకుండా రాజా అడ్డు పడ్డారనే చర్చ పార్టీలో ఉంది. పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ద్వారా మంత్రాంగం నడిపినందువల్లనే ఇప్పుడు బోస్ ద్వారా రాజాపై తాజాగా ప్రతీకారం తీర్చుకున్నారని తెలుస్తోంది. బోస్‌కు ప్రమాదం జరిగితే జ్యోతుల పరామర్శకు రావడం, జగ్గంపేటలో నవీన్ పాదయాత్రకు బోస్ తరచూ వెళ్లి మద్దతు తెలపడం వీరి అవగాహనను చాటుతున్నాయి.

● పరమేశ్వరుడు.. పరిపరి రూపాల్లో..



బాదంపప్పుతో ముక్కంటి రూపం..



నెమలి పింఛాలు, నూలుతో పరమేశ్వరుడి ప్రతిరూపం

చరాచర జగత్తు అంతటా వ్యాపించిన పరమేశ్వరుడిని భక్తులు పరిపరి రూపాల్లో అర్చిస్తుంటారు. మహా శివరాత్రి సందర్భంగా అప్పనపల్లి మైనర్‌రాజు గారి వీధిలో శ్రీ బాల గణపతి మిత్ర బృందం ఆధ్వర్యాన బాదం పప్పు, నెమలి పింఛాలు, నూలు దారంతో రూపొందించిన శివలింగాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సర్వాంతర్యామి అయిన ఆ సదాశివుడిని సరికొత్త రూపాల్లో దర్శించిన భక్తులు తన్మయులవుతున్నారు. – మామిడికుదురు



ద్రాక్షారామ ఓంశాంతి భవనంలో రుద్రాక్ష శివలింగం




అమలాపురం ఓం శాంతి కేంద్రం పుష్పాలతో శివయ్య

ద్రాక్షారామ ఓంశాంతి భవనంలో ఏర్పాటు చేసిన రుద్రాక్ష శివలింగం, అమలాపురం ఓంశాంతి కేంద్రం వద్ద పుష్పాలంకరణతో ఏర్పాటు చేసిన శివలింగం కూడా భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

– రామచంద్రపురం రూరల్/అమలాపురం టౌన్

నీరు.. ఇక జోరు..



మధ్య డెల్టాలోని లొల్ల లాకులు

- సాగు అవసరాలకు పుష్కలంగా జలాలు
- సీలేరు నుంచి అదనంగా రప్పిస్తున్న ప్రభుత్వం
- బైపాస్‌లో 3 వేల క్యూసెక్కులు ఇచ్చేందుకు ఏపీ జెన్‌కో ఉత్తర్వులు
- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 6,591 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ప్రభుత్వ నిర్ణయంతో 9,700 క్యూసెక్కులకు పెరిగే చాన్స్

సాక్షి, అమలాపురం: రబీకి సాగు నీటి సరఫరాలో ఇబ్బందులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఇప్పటికే వంతుల వారీ విధానం.. మండల స్థాయి కమిటీల ఏర్పాటు.. నీరు తోడేందుకు డీజిల్, క్రాస్‌బండ్లకు నిధులు కేటాయించిన ప్రభుత్వం.. తాజాగా సీలేరు నుంచి అదనపు జలాల విడుదలకు పచ్చజెండా ఊపింది. తద్వారా డెల్టా రైతులకు ఎటువంటి సమస్య ఎదురైనా ఆగమేఘాలపై చర్యలు తీసుకుంటామనే విషయాన్ని మరోసారి చేతల్లో నిరూపించింది.

గోదావరి డెల్టా పరిధిలోని తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సుమారు 3.80 లక్షల ఎకరాల్లో రబీ సాగు జరుగుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో తూర్పు, పశ్చిమ డెల్టాలు, కాకినాడ జిల్లాలో తూర్పు డెల్టా, కోనసీమ జిల్లాలో తూర్పు, మధ్య డెల్టా కాలువల ద్వారా సాగునీరందుతోంది. మూడు డెల్టాల్లో 80 శాతం వరి చేలు చిరుపొట్ట దశలో ఉన్నాయి. ఈ సమయంలో చేలకు 90 డ్యూటీ (ఒక క్యూసెక్కుకు 90 ఎకరాలు) చొప్పున నీరు ఇవ్వాల్సి ఉంది. కానీ నీటి రాక తక్కువగా ఉండటంతో 130 డ్యూటీ చొప్పున సాగునీరందిస్తున్నారు. దీనివల్ల మూడు జిల్లాల్లోని శివారు, మెరక ప్రాంతాలకు సమృద్ధిగా సాగునీరందని పరిస్థితి నెలకొంది.

మరింత తగ్గిన నీరు

ధవళేశ్వరం బ్యారేజీ వద్ద శుక్రవారం ఉదయం సీలేరు నుంచి 4,052, పోలవరం ప్రాజెక్టు నుంచి 2,539 కలిపి మొత్తం 6,591 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. తూర్పు డెల్టాకు 2,030, మధ్య డెల్టాకు 1,325, పశ్చిమ డెల్టాకు 3,540 చొప్పున మొత్తం 6,895 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గత వారంతో పోలిస్తే సీలేరు నుంచి 515 క్యూసెక్కుల జలాల రాక తగ్గింది. అయినప్పటికీ బ్యారేజీ వద్ద నిల్వ ఉన్న నీటిని కాలువలకు విడుదల చేస్తున్నారు.

బైపాస్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

డెల్టాలో నీరు పొదుపుగా ఇవ్వడం వల్ల శివారు, మెరకకు పూర్తిస్థాయిలో అందడం లేదని ప్రజాప్రతినిధులు, నీటిసంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి నివేదించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. సీలేరు నుంచి బైపాస్ పద్ధతిలో 3 వేల క్యూసెక్కుల నీరు ఇవ్వాలని ఏపీ జెన్‌కో అధికారులను ఆదేశించింది. దీనికి అంగీకరిస్తూ ఏపీ జెన్‌కో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి మార్చి 8వ తేదీ వరకూ ఈవిధంగా నీరు విడుదల చేయాలని నిర్ణయించింది. ఇప్పుడు ఇవ్వాల్సిన 4,300 క్యూసెక్కులకు అదనంగా 3 వేల క్యూసెక్కులు కలిపి మొత్తం 7,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇప్పుడు వస్తున్న నీటికి అదనంగా మరో 3 వేల క్యూసెక్కులు వస్తే డెల్టా కాలువలకు అవసరాన్ని బట్టి 90 నుంచి 100 డ్యూటీ చొప్పున నీరు విడుదల చేసే అవకాశం కలుగుతుంది.

రబీ కోసం..

గోదావరి డెల్టాలో రబీ నీటి సరఫరాలో అవాంతరాలు ఏర్పడకుండా ప్రభుత్వం వారం రోజుల్లో వరుస నిర్ణయాలు తీసుకుని రైతుల నుంచి ప్రశంసలందుకుంటోంది. ఫిబ్రవరి మొదటి వారంలో వంతుల వారీ విధానం ఆరంభించిన ప్రభుత్వం.. ఇటీవల సాగునీటి సరఫరాకు మండల స్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసింది. నాలుగు రోజుల క్రితం పంట, మురుగునీటి కాలువల నుంచి మోటార్లతో నీరు తోడుకునేందుకు గాను డీజిల్ ఖర్చులు, పంట కాలువలపై క్రాస్‌బండ్ల ఏర్పాటు, ఇతర అత్యవసర పనులకు రూ.11.50 కోట్లు కేటాయించింది. తాజాగా సీలేరు నుంచి అదనపు నీటిని ఇవ్వడం ద్వారా రబీ రైతులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

- జేసీ ధ్యాన్‌చంద్, జెడ్పీ సీఈఓ సత్యనారాయణ
- ముగిసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన



విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న జేసీ ధ్యానచంద్ర



విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న జెడ్పీ సీఈఓ సత్యనారాయణ

అంబాజీపేట: ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, దీనివల్ల వారి భవిష్యత్ లక్ష్యం నిర్ధారణ అవుతుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్‌చంద్ర అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎం.కమలకుమారి అధ్యక్షతన రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ముగిసింది. ముగింపు సభలో ముఖ్య అతిథిగా జేసీ ధ్యానచంద్ర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నచ్చిన అంశాల్లో ఉపాధ్యాయులు మంచి తర్ఫీదు ఇవ్వాలని, దీనివల్ల వారిలోని నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తాను కూడా చిన్నతనంలో ఎన్నో ప్రాజెక్టులు తయారు చేసి, పలు వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొన్నానని చెప్పారు. విద్యార్థుల్లో సమాచార నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు. మరో ముఖ్య అతిథి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సీఈఓ ఎన్వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల ఆసక్తిని గమనించి, వారి ప్రతిభను ఉపాధ్యాయులు వెలికి తీయాలని అన్నారు. డీఈఓ కమలకుమారి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మరిన్ని వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించాలని, ప్రతిభను బట్టి సృజనాత్మకత ఆధారంగా విద్యార్థులను పోటీతత్వంతో తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో 22 మండలాల నుంచి 110 పాఠశాలలు పాల్గొన్నాయని చెప్పారు. అనంతరం ఐదు అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతున్నామని డీఈఓ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి యానానికి చెందిన ఎంఎస్ఆర్ మెరైన్స్ ఎండీ ముదునూరి చైతన్య రూ.1.05 లక్షలతో భోజన వసతి కల్పించారు. దాత అందజేశారు. కార్యక్రమంలో డీవైఈఓ పి.శాలెంరాజు, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ కార్యదర్శి బీర హనుమంతరావు, ఎంఈఓలు క్రిష్టోఫర్ కొర్నేలియస్, సూర్యప్రకాశరావు, జిల్లా గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మోకా ప్రకాష్, సమగ్ర శిక్ష సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు

- ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్ విభాగం: వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు – సీహెచ్ అనూష (కాట్రేనికోన), ఎకో విలేజ్ – ఎన్.తరుణ్ (ఏపీఆర్ స్కూల్, సమనస).
- ఆరోగ్యం – పరిశుభ్రత విభాగం: స్మార్ట్ డస్ట్‌బిన్ ప్రాజెక్టు – కె.అక్షయ మహాలక్ష్మి (నేదునూరు), స్మార్ట్ టర్బయిన్ – డీఎస్ఎస్ఆర్ జగన్ (పాశర్లపూడి బాడవ).
- సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్స్ విభాగం: ఎవాయిడ్ ఆక్సిడెంట్స్ ఎట్ కర్వ్‌డ్ పాత్స్ ప్రాజెక్టు – వై.జగదీష్‌బాబు (దాకలిపేట), ఆర్గానిక్ వరల్డ్ ప్రాజెక్టు – కె.జయపాల్ (మండపేట).
- ఎన్విరాన్‌మెంటల్ అండ్ క్లైమేట్ చేంజెస్ కాజెస్ అండ్ ఎఫెక్ట్ గ్లోబల్ వార్మింగ్ ప్రాజెక్టు – కె.రేష్మ (వీరవరల్లిపాలెం), ఎనర్జీ విత్ నేచురల్ రీసోర్స్ – కేఎస్ రమాదేవి (పెదపట్నలంక).
- మ్యాథమెటికల్ మోడలింగ్ విభాగం: పైథాగరస్ మేథమెటికల్ ప్రాజెక్టు – బి.వికాస్ (గుడిమెళ్లంక), కెన్యూ మెజర్ హైట్స్ – డి.భార్గవి (గంగవరం).

యువశక్తిని సమర్థంగా వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ ఆచార్య ప్రసాదరాజు

రాజానగరం: దేశంలోని యువశక్తిని సమర్థంగా ఉపయోగించుకుంటూ నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్‌చార్జి ఉప కులపతి ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజు అన్నారు. వర్సిటీలోని కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ ఈఈఈ విభాగం ఆధ్వర్యాన 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ వైర్లెస్ కమ్యూనికేషన్' అనే అంశంపై శుక్రవారం సెమినార్ నిర్వహించారు. 'డిజైన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ యూజింగ్ ల్యాబ్ వ్యూ' అనే అంశంపై వర్క్‌షాపు కూడా నిర్వహించారు. వీటిని సందర్శించిన వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ, సాంకేతికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన జర్మనీ వర్సిటీలో ఏపీ నుంచి వెళ్లిన విద్యార్థులే అధికంగా ఉంటున్నారని అన్నారు. తాడేపల్లిగూడెం ఎన్ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నరసింహారావు 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ వైర్లెస్ కమ్యూనికేషన్'పై ఉపన్యసించారు. 'డిజైన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ యూజింగ్ ల్యాబ్ వ్యూ'పై సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ భువనేశ్వర్ ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ బి.సంతోష్ కుమార్ ప్రసంగించారు. అనంతరం ఇంటర్న్‌షిప్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు మౌనిక, ఉమ మహేశ్వరికి వీసీ సర్టిఫికెట్లు అందజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఈసీ మెంబర్ డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డాక్టర్ వి.పెర్సిస్, కన్వీనర్లుగా బి.సుధాకిరణ్, జె.హనుమంతు వ్యవహరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ RJY కొంతమూరు VVK నగర్‌లో 120 గజాల W/F ఇండివిడ్యువల్ హౌస్, ఆఫీషియల్ కాలనీలో N/F 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్ 1800 Sft అమ్మకం. రెడీటు ఆక్యుపై. ఈస్ట్ వెస్ట్ ఫ్లాట్స్ 1800 Sft మెయిన్‌రోడ్డ్‌కి దగ్గరగా నూతనంగా నిర్మించబడుచున్నవి. ఫోన్: 99891 54984, 99667 59777 [V-1737]

VILLA FOR SALE
■ 4 BHK, North Facing, 300 Sq.Yrds Luxury Villa for Sale in HNK, Warangal. Cost: 5 Cr. Call: 9866295406. [W-1170523]

LAND FOR SALE
■ తిరుపతికి అతి దగ్గరలో, తిరుపతి–బెంగుళూరు హైవేకి 1.5 కి.మీ, SV&SPW యూనివర్సిటీకి 4 KM, వకుళమాత గుడికి 1 KM దూరంలో స్థలం అమ్మకం. సంప్ర: 6304911168, 9985990890 [P-1144968]

LEASE / RENT
■ 3 Bed room flat for lease/rent office /house (no Monthly rent) in Prakash Nagar near Ladies Club with car parking, west facing ✆ : 83412 16762 [R-1188040]

PLOT FOR SALE
■ మదిలీపట్నంలో కత్తిపూడి ఒంగోలు బైపాస్ తారు రోడ్డు ఆనుకొని 25 ఎకరాలు ఇండిపెండెంట్ హౌస్ 165 గజాల్లో 36 లక్షల్లో కలవు. ఓపెన్ ప్లాట్స్ గజం రూ. 9999/- ✆ 79977 66164 [B-887]

Services

■ We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5590]

BUSINESS OFFER
■ ఇంటివద్ద నుండే వ్యాపారం (పార్ట్‌టైమ్ & ఫుల్‌టైమ్). ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలో వెల్‌నెస్ కన్సల్టెంట్‌గా వర్క్ చేయుటకు ఇంట్రెస్ట్ ఉన్నవారు సంప్రదించగలరు. అందరూ అర్హులే. ✆ : 93470 63794 [R-5650]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786678]

Wanted

■ RJYలో జాబ్ చేయుటకు లేడీ MULTI MEDIA Computer Operators కావలెను. ఆకర్షణీయమైన జీతం. అడ్రస్ : World in Action. Ho No.107, Municipal Colony, RJY. Cont : 7386096289 [R-5583]

■ ప్రముఖ బ్యాంక్‌లో పని చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 40 to 53 yrs, జనరల్ షిఫ్ట్, 26 Days, ప్రదేశం: రావులపాలెం, అనపర్తి, దవళేశ్వరం, పెద్దాపురం, జగ్గంపేట, ఏలేశ్వరం. ✆ 91826 46763 [B-896]

■ SBCo కంపెనీలో East Godhavari లో పనిచేయుటకు 50 మంది స్త్రీ/పు॥ కావలెను. అర్హత: 10th, Inter, Degree Diploma- P/F శిక్షణ కాలంలో 9000 తరువాత 25000 సంపాదించుకోవచ్చు. ఇంటర్వ్యూ ఈ రోజు ఫో. 9010420209. [WA-6481]

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888. [H-786834]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ. 10–30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999 [HA-998]

■ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ కావలెను. జీతం: రూ.15,000/- నుండి రూ.25,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ : 73966 14017 [R-206]

■ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: రూ.10,000/- నుండి రూ.20,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ : 73966 14017 [R-207]

■ ప్రైమరీ టీచర్లు, సెంకడరీ టీచర్లు, ఐఐటి ఫౌండేషన్ కోర్సు టీచర్లు అన్నిసబ్జెక్టులకు కావలెను. ఇంటర్వ్యూ : ది.19-2-2023 ఆదివారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్, బొమ్మూరు to కేశవరం రోడ్, సంపత్‌నగర్, రాజమండ్రి నందు జరుగును. [R-5647]

WANTED
ITI FITTERS, B.Sc. Freshers
EXPERIENCED for Reputed Top Pharma Company Near KAKINAD BEACH
Contact
8309623927

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781824]

■ రాజమండ్రి, అమలాపురం పరిసరప్రాంతాలలో ప్రముఖ కంపెనీలో పార్ట్/ ఫుల్ టైంగా పనిచేయుటకు డిగ్రీ/డిప్లొమో చేసి స్మార్ట్ ఫోన్ కలిగియున్న స్త్రీ / పు సం॥ ✆ 98481 52681, 63017 07038 [O-786994]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ J Group కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్ Qualification: 10th, Inter, Degree. ఫోన్ 96666 10433. [HA-741]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తపాలా సమ్మెను విజయవంతం చేయాలి




మల్రెడ్డి తదితరులను సత్కరిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

మండపేట: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జేఏసీ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.మల్రెడ్డి తపాలా ఉద్యోగులకు పిలుపునిచ్చారు. స్థానిక పోస్టాఫీసులో వై.కామేశ్వరి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తపాలా ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బలవంతపు టార్గెట్ల కోసం ఉద్యోగులపై ఒత్తిళ్లు, వేధింపులు ఆపేయాలని, 12, 24, 36 సంవత్సరాల సర్వీసు ఉన్న ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనలో భాగంగా ఈ నెల 20 నుంచి సహాయ నిరాకరణ పాటించాలని, ఏవిధమైన అకౌంట్లు ఓపెన్ చేయరాదని, మార్చి 2న డివిజనల్ ఆఫీసు వద్ద ధర్నా చేయాలని, 16, 17 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం తిరుపతి డివిజన్ కార్యదర్శి ఇ.శివరామిరెడ్డి మాట్లాడుతూ, యూనియన్లకు అతీతంగా జీడీఎస్ ఉద్యోగులందరూ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. తొలుత మల్రెడ్డి తదితరులను స్థానిక ఉద్యోగులు సత్కరించారు. సమావేశంలో నాయకులు ఆర్.హేమలత, వై.స్వర్ణన్ రాజు, ఎన్వీ మునీశ్వర రావు, గంధ్రోతు రామ కృష్ణ, వి.వీరయ్య చౌదరి, జి.రామకృష్ణ చౌదరి, ఎండీఎం షరీఫ్, కె.రామబ్రహ్మం, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వైద్య కళాశాలలోనూ బూట్ క్యాంప్ కోర్సు

కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసీ



యానిమల్ టిష్యూలతో సర్జరీలపై అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ కరుణాకర్‌రెడ్డి

రాజానగరం: తెలంగాణలోని అన్ని వైద్య కళాశాలల్లోనూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'సర్జికల్ బూట్ క్యాంప్'ను ఒక కోర్సుగా ప్రవేశపెట్టనున్నామని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక జీఎస్ఎల్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో జరుగుతున్న బూట్ క్యాంప్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ తరహా కార్యక్రమాలు వైద్య విద్యార్థులు టీమ్ వర్క్ చేయడానికి, యుద్ధప్రాతిపదికన చికిత్స ప్రారంభించడానికి, అనుభవంతో కూడిన నైపుణ్యాలను వృద్ధి చేయడానికి ఉపయోగపడతాయని పీజీ మెడికోలకు వివరించారు. సర్జరీ, గైనకాలజీలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్న 50 మంది మెడికోలు తాము నేర్చుకోవలసిన మౌలిక అంశాలను ఒక మాడ్యూల్‌గా క్రోడీకరించారు. ఈ అంశాన్ని అందరికీ ఏకకాలంలో చేరవేసి, అవగాహన కలిగించడంలో భాగంగా కళాశాలలో 5 రోజుల 'సర్జికల్ బూట్ క్యాంప్' సోమవారం ప్రారంభించారు. కృత్రిమ కేసులను సిమ్యులేషన్ యూనిట్‌లో ట్రీట్ చేయడం, యానిమల్ టిష్యూలతో సర్జరీలు చేయించడం, రోబోటిక్ కెడావర్ లాబ్‌లో మానవ మృతదేహాల లోపలి భాగాలను అధ్యయనం చేయడం, ఆపరేషన్ థియేటర్లలో జరిగే 15 సర్జరీలను స్క్రీన్‌పై లైవ్‌లో చూస్తూ కేసుపై చర్చించడం బూట్ క్యాంప్ ప్రత్యేకతలు. దీనికి ఫ్యాకల్టీగా డాక్టర్ ఎన్.మూర్తి (యూకే), ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణమూర్తి (కాకినాడ) వ్యవహరించారు. జీఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, సర్జరీ, గైనకాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల ప్రొఫెసర్లు ఈ క్యాంప్‌ను ప్రారంభించారు. జీఎస్ఎల్‌లో సిమ్యులేషన్ లాబ్, రోబోటిక్ కెడావర్ ల్యాబ్‌లు ఉన్నందునే ఈ క్యాంప్‌ను సమర్థవంతంగా నిర్వహించగలిగామని సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సమీర్‌రంజన్ నాయక్ చెప్పారు.

రెండవ రోజు నామినేషన్లు నిల్

కాకినాడ సిటీ: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు శుక్రవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల స్వీకరణకు ఆర్వో కార్యాలయంలో అధికారులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వేచి ఉన్నారు.. ఈనెల 23వతేదీ వరకు నామినేషన్లకు గడువు ఉంది.

రూ.3 కోట్లకు సిమెంట్ వ్యాపారి టోకరా?

మండపేట: భవన యజమానులు, వడ్డీ వ్యాపారులకు పట్టణానికి చెందిన ఒక సిమెంట్ వ్యాపారి సుమారు రూ.3 కోట్ల మేర టోకరా వేసినట్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్థానిక కేపీ రోడ్డులోని రావిచెట్టు సమీపాన ఆ వ్యక్తి 15 ఏళ్లుగా సిమెంట్ వ్యాపారం చేస్తున్నాడు. సిమెంట్ ధరలు విపరీతంగా పెరిగిపోతాయని చెప్పి భవన యజమానులు, కాంట్రాక్టర్ల నుంచి అడ్వాన్సుల రూపంలో రూ.లక్షల్లో వసూలు చేసినట్టు తెలిసింది. వ్యాపార నిర్వహణ కోసమని బయట వడ్డీ వ్యాపారుల వద్ద కూడా రూ.లక్షల్లో అప్పులు తెచ్చినట్టు సమాచారం. ఈ సొమ్ము దాదాపు రూ.కోట్లు పైగా ఉంటుందని అంటున్నారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా, స్టాకు తక్కువగా వచ్చిందని కొందరికి సిమెంటు ఇస్తూ సరిపెట్టేవాడు. ఇటీవల యజమానులు, వడ్డీ వ్యాపారుల నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో హఠాత్తుగా అతడు ఇంటి నుంచి ఉడాయించినట్టు సమాచారం. ఈ విషయమై బాధితులు ప్రశ్నిస్తుండగా తమకేమీ తెలీదని అతడి కుటుంబ సభ్యులు బదులిస్తున్నట్టు తెలిసింది. దీనిపై తమకు ఫిర్యాదులేవీ రాలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి నెం.2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, వార్డు నెం.5, శ్రీనగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. ఫోన్: 0884-2366727

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 30-03-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది. 30-03-2023, ఉ॥ 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది: 29-03-2023, సాయంత్రం 4.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, కాకినాడ గాంధీనగర్ టిఇఎస్ బ్రాంచ్ (13259), ఫోన్: 9440905122

1. ఋణగ్రహీత(లు): శ్రీమతి కట్టా సునీత దేవి, భర్త: కట్టా వివేకానంద, హామీదారు: శ్రీ కట్టా వివేకానంద, తండ్రి: సూర్యనారాయణ. బకాయి మొత్తం: తేది. 31.01.2023 నాటికి రూ.35,63,752.87/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీమతి కట్టా సునీత దేవి, భర్త: కట్టా వివేకానంద: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సబ్-రిజిస్ట్రీ, ఇంద్రపాలెం పంచాయితీ, సూర్యారావుపేట శివారు, పాత డి.నెం.2-24 (ఇంద్రపాలెం పంచాయితీ సెక్రటరీ ఎండోర్స్‌మెంట్ ఇచ్చిన డోర్ నెం. తెలియబడినది), ఎస్ నెం.25/4ఎ, ప్లాట్ నెం.18 నందు శ్రీమతి కట్టా సునీత దేవి గారి పేరున గల 292 చ॥గజముల ఖాళీ స్థలం ఉమ్మడి దారి, అన్ని ఈజ్‌మెంటరీ మొ॥ హక్కులతో. హద్దులు: తూర్పు: పితాని సత్యమాంబ మరియు ఇతరుల స్థలం – 43.6 అ॥లు లేదా 13.25 మీ॥లు, పడమర: ఇ మహాలక్ష్మి స్థలం – 54.9 అ॥లు లేదా 16.68 మీ॥లు, ఉత్తరం: ముత్యాల సీతారామ సత్యవతి గారి స్థలం – 51.0 అ॥లు లేదా 15.54 మీ॥లు, దక్షిణం: రోడ్డు – 56.0 అ॥లు లేదా 17.06 మీ॥లు.

రిజర్వుధర రూ. 53,00,000/-	ధరావత్తు సొమ్ము రూ. 5,30,000/-

2. ఋణగ్రహీత(లు): M/s. ఎ కె సెక్యూరిటీ & ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రమోటర్: శ్రీమతి. మీనాక్షి సుందరం కొప్పిసెట్టి మరియు హామీదారు: శ్రీమతి. పద్మజ కొప్పిసెట్టి.
బకాయి మొత్తం: తేది. 31.01.2023 నాటికి రూ. 29,04,557.88/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: కొప్పిసెట్టి మీనాక్షి సుందరం: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్-రిజిస్ట్రీ, నవరపాలెం గ్రామ పంచాయితీ, వన్నె చింతలపూడి గ్రామం, డి.నెం. 2-68, ఎస్. నెం. 349 నందు 288 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆర్‌సిసి బిల్డింగ్ యావత్తు. దారి, నీరు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: సత్తిరాజు యొక్క పొలం, పడమర: సత్తిరాజు యొక్క గేసు, దక్షిణం: సత్తిరాజు యొక్క ఇల్లు, ఉత్తరం: రాజవీధి.

రిజర్వుధర రూ. 22,00,000/-	ధరావత్తు సొమ్ము రూ. 2,20,000/-

కెనరా బ్యాంక్, కాకినాడ దెయిరీ ఫామ్ సెంటర్ బ్రాంచ్ (13262), ఫోన్: 7382616749

3. ఋణగ్రహీత(లు): శ్రీ కంకటాల దత్తు సందీప్, తండ్రి: నాగ వెంకట బుచ్చిరామయ్య మరియు హామీదారు: శ్రీ కంకటాల పట్టాభి రామయ్య, తండ్రి: కె. నాగేశ్వరరావు. బకాయి మొత్తం: తేది. 31.01.2023 నాటికి రూ. 20,08,070.94/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీ కంకటాల దత్తు సందీప్, తండ్రి: నాగ వెంకట బుచ్చిరామయ్య:
తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, తూరంగి గ్రామం, తూరంగి గ్రామపంచాయితీ, ఎస్.నెం. 218/2 నందు ఎ. 2.19 సెంట్లు మరియు ఎస్.నెం. 218/4 నందు ఎ. 0.17 సెంట్లు కలిపి మొత్తం ఎ. 2-36 సెంట్లలో 630.80 చ॥గ॥లో ప్లాట్ నెం. 29 నందు 118.05 చ॥గ॥, ప్లాట్ నెం. 30 నందు 118.05 చ॥గ॥, ప్లాట్ నెం. 31 నందు 105.55 చ॥గ॥, ప్లాట్ నెం. 32 నందు ఉత్తరం వైపు 29-44 చ॥గ॥ కలుపుకొని స్థలం మొత్తం విస్తీర్ణం 371.09 చ॥గ॥. ప్లాట్ నెం. 29 లోని 118.05 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 37 లో స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 28లో స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 30 లో స్థలం. ప్లాట్ నెం. 30 లోని 118.05 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 36 లో స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 29 లో స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 31 లో స్థలం ప్లాట్ నెం. 31 లోని 105.55 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 35 లో స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 30 లో స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 32 లో స్థలం. ప్లాట్ నెం. 32 లోని 29.44 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 34 లో స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 31 లో స్థలం, దక్షిణం: ఈ ప్లాట్‌లో మిగతా స్థలం.

రిజర్వుధర రూ. 30,00,000/-	ధరావత్తు సొమ్ము రూ. 3,00,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కాకినాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. మొబైల్: 8333057117
ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 14-02-2023, ప్రదేశం: కాకినాడ ప్రాంతీయ కార్యాలయం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్